ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.26.03.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దున్నేవాడిదే భూమి అన్న సాయుధ పోరాట సిద్ధాంతం స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం భూములపై ప్రజలకు హక్కులు అందిస్తోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.
2. రాష్ట్రంలో వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థను తిరిగి పునరుద్ధరిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ రోజు శాసనసభలో తెలిపారు.
3. మహిళల భద్రత కోసం ఎంఎంటీఎస్ రైళ్లలో 'పానిక్ బటన్'ను ఏర్పాటు చేయాలని దక్షిన మధ్య రైల్వే నిర్ణయించింది.
4. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఆలయ పునర్నిర్మాణం, భూ సేకరణకు నిధులు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది.

-----------------------------

**అసెంబ్లీ**

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ పద్దులపై ఈ రోజు శాసనసభలో చివరి రోజు చర్చ కొనసాగుతోంది. సాధారణ పరిపాలన, న్యాయ, హోం, ఆర్థిక శాఖతో

సహా వివిధ పద్దులపై చర్చ చేపడుతున్నారు. దున్నేవాడిదే భూమి అనేది సాయుధ పోరాట సిద్ధాంతమని, ఆ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం భూములపై ప్రజకు హక్కులు అందిస్తోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ రోజు శాసనసభలో భూభారతి అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక్క సంతకంతో భూమిపై హక్కులు కోల్పోయేలా చేసిన చట్టం ధరణి అని ఆరోపించారు. ఆ చట్టాన్ని రద్దు చేసి భూభారతి పేరుతో కొత్త చట్టం తీసుకొచ్చామని తెలిపారు.

**----------- సౌండ్ బైట్ భట్టి విక్రమార్క ----------------**

ఇదే అంశంపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో భూభారతిపైనే ఎన్నికలకు వెళ్తామని అన్నారు. ప్రజల అభీష్టం మేరకు విస్తృత చర్చలు చేపట్టి, శాస్త్రీయ పద్ధతిలో ఈ చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. ఈ అంశంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే ఆ పార్టీని ప్రజలు ఓడించారని అన్నారు. ఈ అంశంపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని ఎద్దేవా చేశారు.

**డెస్క్**

--------------------------------------

**వీఆర్ఏ**

రాష్ట్రంలో వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థను తిరిగి పునరుద్ధరిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ రోజు శాసనసభలో తెలిపారు. ఎలాంటి

విధివిధానాలు లేకుండా ఒక్క జీవోతో 23 వేల మందిని గత ప్రభుత్వం రోడ్డున పడేసిందని ఆరోపించారు.

**------- సౌండ్ బైట్ పొంగులేటి --------------**

ఇందిరమ్మ ఇళ్ల గురించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు పడక గదుల ఇళ్ల గురించి మాటలకు మాత్రమే పరిమితమయ్యారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని తెలిపారు.

**డెస్క్**

--------------------------------

**కేటీఆర్**

రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టర్లు చేపడుతున్న పనుల్లో 30 శాతం కమిషన్లు తీసుకుంటున్నారనే ప్రచారం జరుగుతోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారకరామారావు ఈ రోజు శాసనసభలో ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహా అధికార పక్ష సభ్యులు అభ్యంతరం తెలిపారు. తారకరామారావు చేసిన వ్యాఖ్యలను సభలో నిరూపించాలని లేని పక్షంలో క్షమాపణలు చెప్పాలని ఉపముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. అనంతరం కేటీఆర్ వ్యాఖ్యలను సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రికార్డుల నుంచి తొలగించారు. దీనికి బీఆర్ఎస్ సభ్యులు నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేశారు.

**డెస్క్**

--------------------------------

**బీఆర్ఎస్**

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శాసనమండలి ఆవరణలో బీఆర్ఎస్ సభ్యులు నిరసన చేపట్టారు. మహిళల ఖాతాల్లో  నెలకు 2,500 రూపాయలు జమ చేయాలని డిమాండ్ చేశారు. బంగారు కడ్డీల నమూనాలు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక విస్మరించిందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడతామని అన్నారు.

**డెస్క్**

------------------------------

**నల్లగొండ సీసీయూ**

పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిని విస్తరిస్తున్నామని ఆస్పత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి తెలిపారు. గతంలో 700గా ఉన్న ఔట్ పేషెంట్ల సంఖ్య 1300కు పెరిగిన నేపథ్యంలో విస్తరణ పనులు చేపట్టామని ఆమె తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి రెఫరల్ కేసులు ఎక్కువగా వస్తుండటంతో క్రిటికల్ కేర్ యూనిట్‌ను ఏర్పాటు చేశామని ఆమె అన్నారు. దీన్ని ఈనెల 28న రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి ప్రారంభిస్తారని సూపరింటెండెంట్ తెలిపారు. వేసవి నేపథ్యంలో వడదెబ్బ తగిలిన

బాధితులకు కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి 24 గంటల వైద్యసేవలు అందిస్తామని వివరించారు

**పిటిసి, నల్లగొండ జిల్లా**

-------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------------

**పానిక్ బటన్**

మహిళల భద్రత కోసం ఎంఎంటీఎస్ రైళ్లలో 'పానిక్ బటన్'ను ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది. ఇటీవలే హైదరాబాద్‌లో ఎంఎంటీఎస్ రైల్లో మహిళపై అత్యాచార యత్నం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రయాణీకులు భద్రతపై దక్షిణ మధ్య రైల్వే దృష్టి సారించింది. దీనికి అనుగుణంగా రైల్లో పానిక్ మోడ్ బటన్స్, సీసీ కెమరాలు ఏర్పాటు చేయడంతో ఆర్పీఎఫ్ పోలీసుల నిఘాను సైతం పెంచనుంది. అలాగే ప్రతి బోగీని కంట్రోల్ రూమ్ కు అనుసంధానించనుంది.

**డెస్క్**

--------------------------

**బీసీ కమిషన్**

పిచ్చగుంట్ల, బుడబుక్కల, దొమ్మరి, తమ్మల కులాల స్థితిగతులను తెలుసుకొనేందుకు బీసీ కమిషన్ ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ తమ కులాల పేర్లు మార్చాలని అందిన విజ్ఞప్తుల మేరకు వారి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని తెలిపారు. తాము గుర్తించిన అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు.

------------ **సౌండ్ బైట్** ------------------

కాగా ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యులు పాల్గొన్నారు..

**పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా**

--------------------

**భద్రాచలం**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. భద్రాద్రి రామయ్య ఆలయ పునర్నిర్మాణం, భూ సేకరణకు రూ.34 కోట్లు నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాలు మరియు సూచనల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించాలి అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ నేపథ్యంలో భూసేకరణ పనులతో పాటు ఆలయ సమీపంలోని

షాపులు, ఇళ్ళు వెంటనే తరలించాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. శ్రీరామనవమి వేడుకల అనంతరం మంత్రి తుమ్మల చేతుల మీదుగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణం కార్యరూపం దాల్చనుంది.

**PTC- B.KGM**

----------------------------

**లింగ నిర్ధారణ పరీక్షలు**

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు, జిల్లా కలెక్టరేట్ లో ఈ రోజు గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ లింగ ఎంపిక నిషేధ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టంపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. జిల్లాలో "భ్రూణ హత్యలు ఆపేద్దాం.. ఆడపిల్లలను రక్షించుకుందాం..." అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పిస్తామని తెలిపారు.

**పిటీసీ, మంచిర్యాల జిల్లా....**

------------------------------

**ఇఫ్తార్**

ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని జనగామ జిల్లా స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. రంజాన్

పండుగను పురస్కరించుకొని నిన్న రాత్రి స్టేషన్ఘన్పూర్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తో కలిసి ఆయన పాల్గొన్నారు.

**పీటీసీ, జనగామ**

-----------------------------

**BJP - SAUGAT-E-MODI**

ఈదుల్ ఫితర్ పండుగ ముందు దేశవ్యాప్తంగా ఉన్న 32 లక్షల మంది పేద ముస్లింలకు ప్రత్యేక కిట్లను పంపిణీ చేసేందుకు బిజెపి మైనారిటీ మోర్చా సౌగత్-ఎ-మోదీ అనే ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. పేద ముస్లిం కుటుంబాలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఈ పండుగను జరుపుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి మైనారిటీ మోర్చా జాతీయ అధ్యక్షుడు జమాల్ సిద్ధిఖీ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం, ఈద్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, వైశాఖి, నౌరుజ్, ఉగాది, గుడి పడవ వంటి భారత నూతన సంవత్సరాది పండుగల సందర్భాలలో, మైనారిటీ ఫ్రంట్ సౌగత్-ఎ-మోదీ ప్రచార కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి సహాయం అందిస్తారని అన్నారు.

**NSD**

-------------------------

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

----------------------